నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట: విద్యుత్ మరమ్మతుల కారణంగా చంపాపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. చంపాపేట 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పటేల్‌నగర్, శిఖరాఎన్‌క్లేవ్, ఆర్‌టీసీ కాలనీ, వైశాలీనగర్, నాగార్జున, కటకోనికుంట, భానునగర్, కేశవనగర్, ఎస్ఎన్‌నగర్, సింగరేణి కాలనీల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఆస్మాన్‌గఢ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో..

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌గఢ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ విషువర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

అక్బర్‌టవర్, పూల్‌బాగ్, నల్గొండ క్రాస్‌రోడ్, పెట్రోల్ పంప్ బ్యాక్‌సైడ్, కాలడేరా, ఫుట్‌బాల్ గ్రౌండ్, సలీంనగర్ మిల్క్‌బూత్, రేస్‌కోర్స్, మజీద్, సిరిపురం కాలనీ, డెక్కన్ టవర్స్, లక్ష్మీనగర్, ఇంద్రప్రస్థ కాలనీ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పద్మావతి కాలేజ్, సంగం లక్ష్మీబాయి కాలేజీ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

మూసానగర్, కమల్ నగర్, సర్దార్‌జీ బిల్డింగ్, గవర్నమెంట్ సిటీ మోడల్ స్కూల్, నయాగరా హోటల్, ఆది హోండా వర్క్‌షాప్, సాయిరాం మోటార్స్, ఈస్ట్ ప్రశాంత్‌నగర్, ఏపీఏయూ కాలనీ, గడ్డిఅన్నారం, వెంకటేశ్వర కామర్స్ కాలేజ్, తిరుమల హిల్స్, ఇండుస్‌ల్యాండ్ బ్యాంక్, వాణిజ్యవిహార్, నలందా కాలేజ్, బిగ్–సీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

కాలనీవాసులు ఐక్యంగా ఉండాలి



భూమిపూజలో పాల్గొన్న పవన్‌కుమార్

నాగోలు: కాలనీవాసులు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. బుధవారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కాలనీ నూతన ద్వారం కమాన్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికులు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి ప్రసాద్, రాజేశ్వర్‌గౌడ్, కుమార స్వామి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలి



హస్తినాపురంలో పర్యటిస్తున్న సుజాతానాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైతే త్వరితగతిన పూర్తవుతాయని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను బుధవారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట ఏఈ మల్లికార్జున్‌గౌడ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బైక్ ఢీకొట్టింది.. కారు పైనుంచి వెళ్లింది!

రోడ్డు ప్రమాదంలో డిప్లొమా విద్యార్థిని దుర్మరణం



త్రిష (ఫైల్)

చైతన్యపురి: రోడ్డు దాటుతున్న విద్యార్థినిని బైక్ ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా పోలేపల్లి గ్రామానికి చెందిన గుబ్బల లోకేష్ కర్మన్‌ఘాట్ న్యూమారుతీనగర్ కాలనీలో కుటుంబంతో కలిసి ఉంటూ మేస్త్రీ పనిచేస్తున్నాడు. లోకేష్ చిన్న కూతురు త్రిష (20) నాదర్‌గూల్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మూడో సంవత్సరం చదువుతుంది. కళాశాలకు వెళ్లే క్రమంలో బుధవారం ఉదయం మందమల్లమ్మ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఢీకొట్టగా త్రిష కిందపడింది. అదే సమయంలో వేగంగా వచ్చిన ఓ కారు ఆమె పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మర్యాదపూర్వక కలయిక



వనస్థలిపురం: హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన నేలపాటి రామారావు నియమితులయ్యారు. బుధవారం ఆయన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్, రమేష్ నాయక్, గాడిపర్తి నరసయ్య, ఉప్పలపాటి బాబు, రవికుమార్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో జాతీయ జట్టుకు ఎంపికై ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ప్రభుత్వం, దాతలు చేయూతనిస్తే దేశానికి మంచి పేరు తీసుకొస్తానంటున్నాడు. దివ్యాంగ క్రీడాకారుడు. మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం కేశవపురం గ్రామానికి చెందిన రైతు కూలి గోనే శ్రీనివాస్ రెడ్డి-హేమలత కుమారుడు గోనే చింటూరెడ్డి దివ్యాంగుడు. మన్సూరాబాద్ డివిజన్ శైలజాపురికాలనీలోని ప్రభుత్వ దివ్యాంగ వసతి గృహంలో ఉంటూ గీతం యూనివర్సిటీ నుంచి బీకాం పూర్తి చేశాడు. ఎంబీఏ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

-మన్సూరాబాద్

ఆదుకుంటే.. అదరగొడతా!



- అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన దివ్యాంగ క్రీడాకారుడు
- నిధుల లేమితో మిన్నకుండిన పారా త్రోబాల్ ఫెడరేషన్
- ప్రభుత్వం, దాతలు స్పందించాలని వేడుకోలు



జాతీయజట్టుకు ఎంపికైన చింటూరెడ్డిని సన్మానిస్తున్న సినీనటుడు సుమన్ (ఫైల్)

క్రీడల పట్ల ఆసక్తితో..

క్రీడల పట్ల ఆసక్తితో దివ్యాంగుల విభాగంలో క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ పోటీల్లో పాల్గొనేవాడు. గత నెల ఝార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి పారా త్రోబాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లపై మెరుగైన ఆటను ప్రదర్శించి డిసెంబర్ 2 నుంచి 5 వరకు కంబోడియాలో నిర్వహించనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ క్రీడల్లో పాల్గొనే భారత్ జట్టుకు ఎంపికయ్యాడు.

నిధుల లేమితో..

పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిధుల లేమితో అంతర్జాతీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను తమ సొంత ఖర్చులతోనే పోటీల్లో పాల్గొనాలని కోరింది. జాతీయ జట్టుకు ఎంపికై అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు స్పాన్సర్‌షిప్‌ను క్రీడాకారులే సమకూర్చుకోవాలని స్పష్టం చేసింది. దీంతో నిరుపేద రైతుకూలి బిడ్డ అయిన చింటూరెడ్డి తెలిసిన వారి సహకారంతో బ్యాంక్ ఆఫ్ బరోడాను సహాయం కోరాడు. చివరి నిమిషంలో స్పాన్సర్ షిప్ నుంచి తప్పుకుంటున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా తెలపడంతో చింటూరెడ్డి దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. దాతలు ఎవరైనా కాస్త చేయూతనిస్తే మెరుగ్గా రాణిస్తానని గట్టి నమ్మకంతో చెబుతున్నాడు.

ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం పారా క్రీడలకు ఎలాంటి బడ్జెట్ కేటాయించకపోవడంతో పారా క్రీడాకారులు అవస్థలు పడుతున్నారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనా ఆర్థిక వనరులు లేక అవస్థలు పడుతున్నా. నిధుల లేమితో పారా త్రోబాల్ ఫెడరేషన్ స్పాన్సర్లను మీరే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నెల 14లోపు పోటీల్లో పాల్గొంటున్నట్లు ఫెడరేషన్‌లో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఆర్థిక వనరులు సమకూరకపోవడంతో రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. ప్రభుత్వం, దాతలు స్పందించి ఆదుకోవాలి.

–గోనే చింటూరెడ్డి, త్రోబాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు



ఆహ్వాన పత్రం అందజేస్తున్న విద్యార్థి నేతలు

కలెక్టర్‌కు ఆహ్వానం

మలక్‌పేట: నింబోలి అడ్డా ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహంలో సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న ఏర్పాటు చేస్తున్న లైబ్రరీ ప్రారంభోత్సవానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి ఆహ్వానించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. 150 మందికి సరిపడే 500 రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏర్పుల శివలింగం, జిల్లా వెంకటేష్, భూపాల్, మౌనిక ఉన్నారు.

'పది' విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు

మలక్‌పేట: సగౌరా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్ష ఫీజు చెల్లించారని సైదాబాద్ మండల డిప్యూటీ ఈఓ తిరునగరి రాధాకృష్ణ తెలిపారు. మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ జీపీ.రావు 16 పాఠశాలలో చదువుతున్న 760 మంది 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.90 వేల చెక్కును అందజేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జీపీ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాశ్, మందడి వెంకట్‌రెడ్డి, సాంబశివరావు, నారాయణ, అంజనేశ్వర్, వెంకట్‌రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి నిర్మల పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు

దళారీ వ్యవస్థను నిర్మూలిస్తాం



పదవీ బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు

చాదర్‌ఘాట్: హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చెకోలేకర్ లక్ష్మి మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా పాలకవర్గం పని చేస్తుందన్నారు. వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని తెలిపారు. ఎస్.రామారావు, పన్నాల రాజేందర్‌రెడ్డి, ఎండీ షకీల్, ప్రత్యూష, సత్యనారాయణ, సాయిరామ్, మస్రద్ సుల్తానా, పాశం అశోక్‌గౌడ్, శివాజీ, కిషన్‌సింగ్, జగదీష్, కృష్ణ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు.

ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలి

నాగోలు: ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం నాగోల్‌లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం హైదరాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా వాడకట్టి శ్రీకాంత్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా తోట శివకుమార్, కోశాధికారిగా రావికంటి శ్రవణ్ కుమార్‌ను నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్, క్రాంతికుమార్, రాజు, విజయ్, అఖిల్ గుప్తా, శ్రీధర్ గుప్తా పాల్గొన్నారు.

అధ్వానంగా సాయిబాబా గుడి రోడ్డు

వనస్థలిపురం: వనస్థలిపురం వైదేహినగర్‌లో షిర్డీ సాయిబాబా దేవాలయం రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో తరచూ డ్రైనేజీ సమస్యలు తలెత్తుతుండడంతో పలుమార్లు తవ్వి మరమ్మతు చేపట్టి మళ్లీ రోడ్డు వేయకపోవడంతో కంకర తేలింది. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

నియామకం



సత్యనారాయణ

మన్సూరాబాద్: హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మన్సూరాబాద్ ఎరుకల నాంచారమ్మబస్తీకి చెందిన బుద్ద సత్యనారాయణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: టమాట రూ. 25, వంకాయ రూ. 50, బెండ రూ. 45, పచ్చిమిర్చి రూ. 35, కాకర రూ. 26, బీర రూ. 35, క్యాబేజి రూ. 35, ఫ్రెంచి బీన్స్ రూ. 53, క్యారెట్ రూ. 75, దొండ రూ. 26, చిక్కుడు రూ. 45–65, గోకర రూ. 50, బీట్‌రూట్ రూ. 55, క్యాప్సికం రూ. 75, ఆలు రూ. 37, దోస రూ. 35, సొర రూ. 15, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 45, చామగడ్డ రూ. 40. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగోలు డివిజన్ పరిధిలోని నాగోలు జంక్షన్ నుంచి బండ్లగూడ తాజ్ టిఫిన్స్ వరకు నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆయన నాగోలు కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాగోలు నుంచి ఓఆర్ఆర్‌కు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని సమస్యన్నీ పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, ప్రశాంత్ గౌడ్, చిరంజీవి, సురేందర్‌రెడ్డి, రంగేశ్వరి, సతీశ్‌యాదవ్, శిల్ప, చంద్రశేఖర్ ఆజాద్, రావుల రంజిత్‌గౌడ్, శ్రీధర్, చింతల సురేందర్ యాదవ్, జీహెచ్ఎంసీ అధికారులు డీఈ కనకయ్య, ఏఈ దీపక్ పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

గిరిజనులపై అక్రమ కేసులను ఉప సంహరించుకోవాలి



మాట్లాడుతున్న కొర్ర మోతీలాల్ నాయక్

సైదాబాద్: వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో అమాయక గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ పెద్దలు తమ సానుభూతిపరులైన అగ్రవర్ణాల వారి లబ్ధికోసం ఫార్మా కంపెనీల పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. లగచర్ల, రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలకు చెందిన గిరిజనులు భయాందోళనలతో తమ సొంత తండాలను వదిలి దూరప్రాంత బంధువుల ఇళ్లలో ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. దాడికి బాధ్యులను చేస్తూ 16 మంది గిరిజనులను జైలుకు పంపారని అన్నారు. ప్రభుత్వం స్పందించి రిమాండ్‌లో ఉన్న గిరిజనులను బేషరుతుగా విడిచిపెట్టి అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని లేకుంటే గిరిజన సంఘాలన్నీ ఏకమై రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సక్రిబాయి, రమావత్ దేవులనాయక్, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

విరాళం అందజేత



చెక్కు అందజేస్తున్న రామచంద్రరావు

దిల్‌సుఖ్‌నగర్: నిరుపేదలకు సేవలు అందిస్తున్న వికారాబాద్ జిల్లాలోని మోమీన్‌పేట మండలం కేసారం గ్రామంలోని వేదహిత ఫౌండేషన్‌కు ఆర్‌కేపురం చిత్రలేవుట్ కాలనీలోని ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.రామచంద్రరావు బుధవారం రూ.10,116 విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మన్యుంద్ర మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా, యాగశాల, వేద పాఠశాలల్లో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ ట్రస్ట్‌కు చేయూతనందిస్తున్న రామచంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, ట్రస్ట్ సలహాదారులు మధుసూదన్‌రావు, కార్యవర్గ సభ్యులు భరత్, రేణుకా పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ యాగం



నాగోలు: నాగోలు శివపురికాలనీలో బుధవారం కోటి శ్రీ దత్రాత్రేయ మూల మన్త్ర జప సహితంగా శ్రీ పంచాయతన పూర్వక పాంచాహ్నిక శ్రీదత్తాత్రేయ యాగం ఘనంగా ప్రారంభమైంది. వాచస్పతి వైదిక సంస్థాపన వ్యవస్థాపకులు కేసా ప్రగడ ఫణింద్ర రాజశేఖర శర్మ, హరినార నాథ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం(నేడు) గణపతి సహస్ర నామర్చాన లక్ష్మీగణపతి మూల మన్త్ర హోమం, గణపతి అధర్వ శీర్ష హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నాగోలులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నాగోలు: నాగోలు పరిధిలోని సామ్రాట్ బార్ అండ్ రెస్టారెంట్, దసరా రెస్టారెంట్, నవరసా రెస్టారెంట్‌లలో బుధవారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. నాన్‌వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతూ, గడువు ముగిసిన పాలు, బ్రెడ్ ప్యాకెట్లు, మసాలాలు, బ్లాక్‌సాల్ట్, పసుపు, సాస్‌లు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వంట గది పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నయన్నారు. దసరా రెస్టారెంట్‌లో కుళ్లిపోయిన మటన్ వాడుతున్నట్లు నిర్ధారించారు. కర్మన్‌ఘాట్‌లోని రాఘవేంద్ర టిఫిన్స్‌లో ఎల్‌బీనగర్ జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారులు జోన్ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.



ఓ హోటల్‌లోని వంటగదిని పరిశీలిస్తున్న అధికారులు

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT::LB NAGAR
G.W. O.P. No.95 OF 2024

BETWEEN:
Kaja Renuka & others ...Petitioners
AND
All Concerned ...Respondents

To,
All Concerned

You are all hereby informed that the Petitioners in the above G.W.O.P., filed in the above said Hon'ble Court seeking for the relief of appointing the Petitioner No.1 as a guardian of her minor daughter i.e., **Kaja Venkata Lakshmi Anasuya Samitha Yaassasvini,** D/o. late K.S.Chakravarthy and to permit her to sell away her minor daughter's half share in the petition schedule property i.e., House admeasuring 150 Sq. Yrds., B-125, "B" Category in Phase-1, Vanasthalipuram Residential Complex, in Sy.No.201, of Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy district, and to purchase another profitable property in their name and the same is stood posted to **05-12-2024.** If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by 10.30 a.m., on **05-12-2024** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

SCHEDULE OF PROPERTY

All that house admeasuring 150 Sq.Yrds., B-125. "B" Category in Phase-1, Vanasthalipuram Residential Complex, in Sy.No.201. of Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy district, bounded as follows:-
NORTH: H.No.124, LIG, **SOUTH:** H.No. B-126, LIG, **EAST:** H.No.B-114, LIG, **WEST:** 6.00mts, wide Road.

By order of the Court
JILLA RAMANA RAO, ADVOCATE
H.No.11-14-328, Beside DVM College, Siri Nagar Colony, L.B.Nagar, Ranga Reddy District. Mobile No.9849820156

కార్తీక దీపోత్సవం

కార్తీకమాసం సందర్భంగా నాగోలు డివిజన్ సాయినగర్ కాలనీలోని మైసమ్మ పోచమ్మ దేవాలయంలో బుధవారం రాత్రి మాతా మైసమ్మ పోచమ్మ మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో లలితా సహస్ర నామ పారాయణం నిర్వహించిన అనంతరం 1,116 దీపాలు వెలిగించారు. దేవాలయ పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. పూజల్లో ఆలయ చైర్మన్ ఐలయ్య, కోశాధికారి యాదయ్య, ధర్మకర్తలు ఉమేష్‌గౌడ్, చిన్న వెంకట్, అరవింద్, వెంకట్, దయానంద రెడ్డి, నరేందర్‌గౌడ్, మల్లారెడ్డి, పద్మజ పాల్గొన్నారు. –నాగోలు



దివ్య దర్శనం

ఆర్‌కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భూసమేత శ్రీమన్నారాయణ స్వామికి చిలుక క్షీరాబ్ది పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల కడలిలో స్వామివారు ఆదిశేషుడిపై దివ్య దర్శనం ఇచ్చారు. అర్చన, పాల కడలికి భక్తులు పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సోమ సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అంజయ్య గుప్తా పాల్గొన్నారు. –దిల్‌సుఖ్‌నగర్

